క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున పట్టణంలోని పలు కాలనీల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ డి.శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గొల్లగూడ, పెద్దబండ, అవుట్ డోర్ స్టేడియం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

గీతకార్మికులకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి

నల్లగొండ : గీతకార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం వేయి కోట్ల రూపాయలతో సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని గీత పనివారల సంఘం రాష్ట్ర నాయకుడు పబ్బు వీరస్వామి కోరారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గీత కార్మికులు ప్రమాదవశాత్తు చెట్ల పైనుంచి పడితే మెడికల్ సర్టిఫికెట్ ద్వారానే పర్మినెంట్ ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు మాట్లాడుతూ గీతకార్మికులు చెట్లు ఎక్కేందుకు యంత్రాలను అందజేయాలని అన్నారు. అన్ని గ్రామాల్లో బెల్టు షాపులను రద్దు చేసి గీతకార్మికులకు ద్విచక్ర వాహనాలు మంజూరు చేయాలన్నారు. తాటి, ఈత వనాలపై గీతకార్మిక సొసైటీలకు చెట్ల పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. చింతపల్లి పుల్లయ్య, కుంభం జయరాములు, వనం వెంకన్న, ఎరుకల నిరంజన్, ధోతి పాండరి, బి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపుల నిర్మూలనకు సహకరించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

చండూరు : గట్టుప్పల్ మండల కేంద్రంలో బెల్ట్ షాపుల నిర్మూలనకు గ్రామస్తులు సహకరించాలని ఆ గ్రామ సర్పంచ్ ఇడెం రోజా పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బెల్ట్ షాప్‌ల నిర్మూలనకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గ్రామంలో బెల్ట్ షాప్‌లు లేకుండా చేసేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అఖిలపక్ష కమిటీ నిర్ణయం తీసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బెల్ట్ షాప్‌ల యజమానులకు నోటీసులు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడెం కైలాసం, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భీమగాని మల్లేషం, పగిళ్ల ఆది, మహేష్, మాజీ సర్పంచ్ పోరెడ్డి ముత్తిరెడ్డి, అందె రాము, శ్రీను, బాలయ్య, కారింగు వెంకటమ్మ, చరిపల్లి విజయలక్ష్మి, అంజమ్మ, భారతమ్మ పాల్గొన్నారు.

31న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

మర్రిగూడ: ఈ నెల 31న వట్టిపల్లి పరిధిలోని బట్లపల్లి గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మల్లికార్జున్ తెలిపారు. ప్రథమ బహుమతి రూ.30,116, ద్వితీయ బహుమతి రూ.20,116, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రూ.5,116, షీల్డ్ అందించనున్నట్లు వివరించారు. ఎంట్రీ ఫీజు రూ.999 చెల్లించాలని పేర్కొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మునుగోడు: ప్రభుత్వ భూములను కబ్జాచేసి ప్లాట్లు చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, కబ్జాకు గురైన భూములను కాపాడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్గూరి నర్సింహ డిమాండ్ చేశారు. మునుగోడు మండల కేంద్రంలోని సర్వే నంబర్ 336, 37 లలో పట్టా పేరుతో ప్రభుత్వ భూమిని కబ్జాచేశారని ఆరోపిస్తూ బుధవారం డిప్యూటీ తహసీల్దార్‌కు సీపీఐ నాయకులు ఫిర్యాదు చేశారు. అనంతరం బొల్గూరి నర్సింహ మాట్లాడుతూ మునుగోడు పెద్దవాగుకు ఆనుకుని ప్లాట్లుచేసి విక్రయించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. వినతి పత్రం అందించిన వారిలో మాజీ జెడ్పీటీసీ గోసుకొండ లింగయ్య, సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, తిరిపారి వెంకటేశ్వర్లు, ఈదులకంటి కైలాస్ గౌడ్, దుబ్బ వెంకన్న ఉన్నారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

చిట్యాల: గుండ్రాంపల్లి గ్రామంలో సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను సీపీఐ సీనియర్ నాయకుడు బొడిగె బక్కశెట్టి ఎగురవేశారు. మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా లక్ష్మయ్య, బొడిగె సైదులుగౌడ్, జిల్లా యాదయ్య, ఏర్పుల రాములు, కేతరాజు అంజయ్య, సీమ అంజయ్య, రత్నం లింగస్వామి పాల్గొన్నారు.

ప్రజా పాలనను విజయవంతం చేయాలి

- ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణపై ప్రజాప్రతినిధులకు, అధికారులకు అవగాహన సదస్సులు
- హాజరైన ఎమ్మెల్యే వేముల వీరేశం, ప్రత్యేక అధికారులు



నకిరేకల్ : సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



మునుగోడు: అవగాహన కల్పిస్తున్న జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి

నకిరేకల్ : రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకుని విజయవంతం చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నకిరేకల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నియోజకవర్గ స్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులకు సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆరు గ్యారంటీ స్కీంలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రతి ఇంటికి దరఖాస్తు పత్రాన్ని అధికారులు అందించాలన్నారు. ప్రతి నాలుగు నెలలకోసారి ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించిన ప్రజలను నుంచి దరఖాస్తులు తీసుకుంటామన్నారు. ప్రజా పాలన ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నకిరేకల్ నియోజకవర్గంలోని ఆయా మండలాల ఎంపీపీలు బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు, జిల్లా ముత్తిలింగం, పెరుమాళ్ల శేఖర్, జెడ్పీటీసీలు మాద ధనలక్ష్మి, వసంత, స్వర్ణలత, మున్సిపల్ చైర్మన్లు రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, ప్రత్యేక అధికారులు విజేందర్‌రెడ్డి, మహ్మద్ జానీ అలీ, కిరణ్‌కుమార్, సీఐలు రాఘవరావు, రాజశేఖర్, నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ఎంపీడీఓలు, తహసీల్దార్‌లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి దరఖాస్తులు అందించాలి

నల్లగొండ రూరల్: ప్రభుత్వం అమలు చేస్తున్న అభయ హస్తం దరఖాస్తు ఫారాలు ప్రతి కుటుంబానికి అందించాలని డీఆర్‌డీఏ ఏపీడీ నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీరాజ్ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, ఇతర శాఖల అధికారులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. దరఖాస్తు ఫారాలకు తగిన ఆధారాలు జతచేసి అధికారులకు అందించాలని సూచించారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రతి గ్రామంలో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. వచ్చిన దరఖాస్తులన్నిటిని అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారన్నారు. దరఖాస్తుదారులు స్థానికంగా నివాసం లేకుండా మరోచోట ఉన్నా, తీర్థయాత్రలకు వెళ్లినా, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అన్ని గ్రామాల్లో డప్పు చాటింపు చేసి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తులు పూర్తి చేసేందుకు సహాయకులను నియమించాలన్నారు. దరఖాస్తులు ముందుగానే ఇంటికి అందజేయాలన్నారు. ఆధార్‌కార్డు ఏ ప్రాంతంలో చిరునామా ఉన్నా ఇబ్బంది ఉండదని దరఖాస్తుకు ఆధార్ జిరాక్స్ జత చేసి ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ సుమన్, డీటీ పద్మ, ఆర్ఐ అమర్‌నాథరెడ్డి పాల్గొన్నారు.

వార్డు సభలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

నల్లగొండ టూటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన వార్డు సభలను విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మెప్మా ఆర్పీలు, మున్సిపల్ టీం లీడర్లు, ఆశా వర్కర్లు, టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రజా పాలన సభలు నిర్వహించాలని, దరఖాస్తు ఫారాలు ప్రజలందరికీ అందించి, వాటిని నింపి ప్రజలకు సహకరించాలని కోరారు. వార్డుల తోపాటు మున్సిపల్ కార్యాలయంలో కూడా ఒక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రజా పాలన సభలు జరుగుతాయని అన్నారు. సమావేశంలోఅసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, మున్సిపల్ రాములు, డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి, సీడీపీఓ నిర్మల తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ నవీన్‌కుమార్

జనవరి 6 వరకు ప్రజా పాలన సభలు

ప్రభుత్వం ఆరు గ్యారంటీల పథకాల అమలు కోసం నేటి నుంచి జనవరి ఆరో తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన సభలు నిర్వహించనున్నట్లు నీలగిరి మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం నీలగిరి మున్సిపల్ కార్యాలయంలోని తను చాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు 8 రోజుల పని దినాల్లో ప్రతిరోజు 8 గంటల పాటు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. నల్లగొండ మున్సిపాలిటీలో 5 కౌంటర్లు ఏర్పాటు చేశామని, దరఖాస్తు ఫారాలు రాసేందుకు ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఒకే ఫారంలో ఐదు పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ప్రతిరోజు ఆరు వార్డుల చొప్పున 48 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి వార్డుకు వార్డ్ ఆఫీసర్లను నియమించామని పేర్కొన్నారు.

ప్రజా పాలన సమర్థవంతంగా నిర్వహించాలి

రామగిరి(నల్లగొండ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తిప్పర్తి ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మిలింగారావు అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంగా పనిచేసి ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మండల ప్రత్యేక అధికారి ఈఈ భూమన్న మాట్లాడుతూ మండలంలోని 26 గ్రామ పంచాయతీలను మూడు క్లస్టర్లుగా విభజించి తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓల ఆధ్వర్యంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపీడీఓ పి.మహేందర్‌రెడ్డి, పీఆర్ డీఈ నాగయ్య, వైస్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, మండల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ సెక్రటరీలు హాజరయ్యారు.



చిట్యాల : మాట్లాడుతున్న చైర్మన్ చినవెంకట్‌రెడ్డి

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రవేశపెట్టిన అభయ హస్తం ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి కోరారు. చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో బుధవారం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజా పాలన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల ప్రజల ద్వారా 28వ తేదీ నుంచి జనవరి 2వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రాగ్యా నాయక్, మున్సిపల్ మేనేజర్ నుజహాత్ ఫాతీమా, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రతి పంచాయతీలో దరఖాస్తుల స్వీకరణ

నార్కట్‌పల్లి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న గ్యారంటీలకు ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకునేందుకు ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జి.యాదగిరి తెలిపారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల, గ్రామస్థాయి అధికారులకు దరఖాస్తుల స్వీకరణ, ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి వెంకటయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ.. నార్కట్‌పల్లి మండలంలో 29 గ్రామ పంచాయతీలకు గాను 50,864 మంది ప్రజలు ఉన్నారని, 15,492 గృహాలు ఉన్నాయని వివరించారు. రోజుకు 4 గ్రామ పంచాయతీల చొప్పున 8 రోజుల్లో గ్రామసభలు పూర్తి చేయనున్నట్లు వివరించారు. దరఖాస్తులను స్వీకరించేందుకు మండలంలో నాలుగు టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెర్వుగట్టు, కొండపాకగూడెం గ్రామాల్లో గురువారం నిర్వహించే కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరేశం పాల్గొంటారని పేర్కొన్నారు.

ప్రజలు ఇచ్చే ప్రతి దరఖాస్తు తీసుకోవాలి

మునుగోడు: ప్రజా పాలన గ్రామ సభల్లో ప్రజలు ఇచ్చే ప్రతి దరఖాస్తు తీసుకోవాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం మునుగోడులో నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, నాంపల్లి, మర్రిగూడ, ఘట్టుప్పల్, సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, డిప్యూటీ తహసీల్దార్‌లతో పాటు ఇతర అధికారులకు ప్రజా పాలన నిర్వహణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌కరణ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజా పాలన సభలు ప్రజాప్రతినిధుల సహకారంతో ఏర్పాటు చేయాలన్నారు. ఆ గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలతోపాటు ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించి గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. సభలకు వచ్చిన ప్రతి ఒక్కరికి దరఖాస్తు ఫారం అందించాలని, దరఖాస్తుదారుడు నింపిన ఫారం తిరిగి తీసుకుని దానిపై టీమ్ లీడర్ సంతకం చేసి రశీదు ఇవ్వాలన్నారు. దరఖాస్తు వెంట ఆధార్, తెల్ల రేషన్ కార్డుల జిరాక్స్‌లు జతచేయించాలన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.



మాట్లాడుతున్న తిప్పర్తి ఎంపీపీ విజయలక్ష్మి

మునుగోడులో..

మునుగోడు: ప్రభుత్వం అందించనున్న సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని గుర్తించేందుకు గ్రామాల్లో నిర్వహించే ప్రజా పాలనను విజయవంతం చేయాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ చైర్మన్ నారబోయిన స్వరూపరాణిరవి కోరారు. బుధవారం స్థానిక రైతు వేదికలో ప్రజా పాలనపై మండలంలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల ప్రకారం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. గ్రామ సభ నిర్వహించే ముందు రోజు విధిగా ఆ గ్రామ ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి, ఎంపీడీఓ ఆర్.భాస్కర్ గౌడ్, డిప్యూటీ తహసీల్దార్ ఎం. నరేందర్, సీడీపీఓ కవిత, ఎంపీఓ సుమలత, సూపరింటెండెంట్ విజయప్రసాద్ పాల్గొన్నారు.

మర్రిగూడ: నేటి నుంచి జనవరి 6వ తేదీ వరకు మర్రిగూడ మండల వ్యాప్తంగా ప్రజా పాలన నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు బుధవారం తెలిపారు. గ్రామాల్లో ఉదయం, మధ్యాహ్నం నిర్వహించే కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

నేడు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

నల్లగొండ: కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం నల్లగొండ పట్టణంలోని పానగల్‌లో నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానికంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జెడ్పీటీసీలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నూతన కమిటీ ఎన్నిక

కనగల్: మండల పరిధిలోని దోరెపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీని బుధవారం ప్రకటించారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా మల్లేపల్లి వీరాసేనారెడ్డి, ఉపాధ్యక్షుడిగా పాలిశెట్టి సత్తయ్య ఎన్నికయ్యారు. అధ్యక్షుడు వీరాసేనారెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

నకిరేకల్ : టీఎన్‌జీఓస్ తాలుకా నూతన కమిటీని బుధవారం నకిరేకల్‌లో సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాల్వాయి గామయ్య, కార్యదర్శిగా మహమ్మద్ జహంగీర్, కోశాధికారిగా రాంప్రసాద్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు పొట్లబత్తుల శ్రీనివాస్‌ను సన్మానించి వీడ్కోలు పలికారు.

నూతన వేతన ఒప్పందం చేయాలని వినతి

నల్లగొండ: విశాఖ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యాజమాన్యం నూతన వేతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఐఎన్‌టీయూసీ, జిల్లా కార్యవర్గం విశాఖ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్‌ల ఆధ్వర్యంలో నల్లగొండ కార్మిక శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొయినుద్దీన్ పాల్గొని మాట్లాడుతూ యాజమాన్యం 2020 సంవత్సరంలో చేసుకున్న వేతన ఒప్పందం 2023తో ముగిసిందని, నూతన ఒప్పందం చేయాలని ఎన్నిసార్లు విన్నవించుకున్నా యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు. అనంతరం కార్మిక శాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. జిల్లా చీఫ్ వైస్ ప్రెసిడెంట్ జమాలుద్దీన్ జిలాని, కోటగిరి శేఖర్, నూకపంగ రమేష్, షేక్ ఖలీల్, దూదిమెట్ల సందీప్, విజయ్, చిట్టిబాబు పాల్గొన్నారు.

భూ పంపిణీ చేయాలి

మర్రిగూడ: మండలంలోని దళితులందరికీ భూములు పంపిణీ చేయాలని కోరుతూ సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ పాండురంగారెడ్డికి వినతిపత్రం అందజేశారు. భూస్వాముల ఆధీనంలో ఉన్న బంచరాయి భూములను అధికారులు గుర్తించి పేదలకు పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, చెల్లం ముత్యాలు, లపంగి మునలయ్య, బొల్లి యాదయ్య, పగిళ్ల మల్లయ్య, నారోజు అంజాచారి, నందిపాటి సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మండల పూజ

నకిరేకల్ : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప పడి పూజ మహోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పూజలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ నూకల రఘునందన్‌రెడ్డి, కనుకుంట్ల సంజీవరెడ్డి, కర్నాటి వెంకన్న పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని శ్రీసాయి మణికంఠ ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామి 14వ మహా మండల పూజ ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి కొటారు సత్యనారాయణశర్మ, గురుస్వాములు వంగూరి లక్ష్మయ్య, గాదగోని వెంకన్న ఆధ్వర్యంలో గణపతి హోమం, అభిషేకాలు, పుష్పాలంకరణ, మహాపడిపూజ వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ, ఆలయ చైర్మన్ జిల్లా ముత్తిలింగయ్య, మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, కాంగ్రెస్ నాయకుడు దైద రవీందర్ సర్పంచ్‌లు సుంకరబోయిన వెంకన్న, ఐతగోని నారాయణ, నాయకులు మిట్టపల్లి శివ, పోగుల నర్సింహ, భిక్షమాచారి, అంజమ్మ, పద్మ, రామకృష్ణ, గణేశ్, వీరాంజనేయులు పాల్గొన్నారు.

ఆర్జాలభావిలో అయ్యప్ప మహాపడి పూజ

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని ఆర్జాలబావిలో బుధవారం అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమాన్ని గురుస్వాములు మేడం విశ్వప్రసాద్, వెంకటేశ్వరగుప్తా, రవికాంత్, రమేష్, నర్సింహస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బట్టి సైదులు, ఏకుల రమేష్, వైష్ణవి, రజిత, అశ్విని భాస్కర్‌గౌడ్, మందడి శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, చింతపల్లి శ్రీను, దాసు, సంజీవరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, సైదులు, నరేందర్‌గౌడ్, రేణుక పాల్గొన్నారు.



మునుగోడు: అభిషేకం చేస్తున్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

మునుగోడు: ప్రతి ఒక్కరు భక్తి భావం కలిగి ఉండాలని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మునుగోడులోని దళిత కాలనీలో బుధవారం నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజకు ఆయన హాజరై స్వామికి అభిషేకాలు చేసి పద్దెనిమిది మెట్ల పడిని వెలిగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తి కలిగిన వ్యక్తికి సత్ప్రవర్తన అలవడుతుందన్నారు. కళాకారుడు కంజర శ్రీను పాడిన పాటలు, భజనలు అలరించాయి. పూజకు హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. ఎంపీటీసీ బొడ్డు శ్రావణినాగరాజుగౌడ్, ఉప సర్పంచ్ పందుల పవిత్రశ్రీను, ఎస్ఎంసీ చైర్మన్లు పందుల పాపయ్య, లింగస్వామి, అయ్యప్ప భక్తులు యాదగిరి, వెంకన్న, పందుల అశోక్, నగేష్ పాల్గొన్నారు.

లాభాల బాటలో సుధా బ్యాంక్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్

రామగిరి (నల్లగొండ): సుధా బ్యాంకు లాభాల బాటలో పయనిస్తోందని బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్ అన్నారు. బుధవారం బ్యాంకు దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలకు అన్ని రకాల రుణాలు అందిస్తున్నామని అన్నారు. 10 సంవత్సరాల్లో బ్యాంకు రూ.32 కోట్ల వ్యాపారం సాధించిందని, ఎలక్ట్రానిక్ యూపీఐ సేవలు చిన్న వ్యాపారస్తులకు కూడా అందుబాటులో ఉండేలా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పానుగోటి నిర్మల , డైరెక్టర్లు బోనగిరి భాస్కర్, శంకర్ లాల్, కక్కిరేణి చంద్రశేఖర్, బ్యాంకు మేనేజర్ భీష్మాచారి, సురేష్ కుమార్, అలుగుబెల్లి నర్సిరెడ్డి భూపాల్‌రెడ్డి, ఖాతాదారులు పాల్గొన్నారు.

నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

చిట్యాల: అభయ హస్తం ఆరు గ్యారంటీల లబ్ధిదారుల ఎంపికకు చిట్యాల మండలంలోని 18 గ్రామాల్లో ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చిట్యాల తహసీల్దార్ జి.దశరథ, ఎంపీడీఓ బి.లాజర్ బుధవారం తెలిపారు. 28వ తేదీన ఎలికట్టె, వెంబాయి, ఆరెగూడెం, బొంగోనిచెర్వు గ్రామాల్లో, 29వ తేదీన చిన్నకాపర్తి, బోయగుబ్బ, పేరేపల్లి, 30వ తేదీన గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి, జనవరి 2వ తేదీన తాళ్ళవెల్లెంల, వట్టిమర్తి, 3వ తేదీన వనిపాకల, ఉరుమడ్ల, 4వ తేదీన సుంకెనెపల్లి, పిట్టంపల్లి, 5వ తేదీన నేరడ, ఏపూరు, 6వ తేదీన వెలిమినేడు గ్రామంలో అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు.

చిట్యాల మున్సిపాలిటీలో..

చిట్యాల మున్సిపాలిటీలో 28వ తేదీన 1వ వార్డు(శివనేనిగూడెం పాత జీపీ కార్యాలయంలో), 2వ వార్డు (ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో), 3వ వార్డు(జెడ్పీహెచ్ఎస్ ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రంలో), 29న 4వ వార్డు(షాదీఖాన భవనం), 5వ వార్డు(పీఏసీఎస్ కార్యాలయంలో), 6వ వార్డు(వెంకటాపురంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో), 30వ తేదీన 7వ వార్డు(స్త్రీ శక్తి భవనంలో), 8వ వార్డు(వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో), 9వ వార్డు(యాదవ సంఘం భవనంలో) దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి తెలిపారు. జనవరి 2వ తేదీన 10వ వార్డు(కమ్యూనిటీ హాల్‌లో), 11వ వార్డు(అంగన్‌వాడీ కేంద్రంలో), 12వ వార్డు(జెడ్పీహెచ్ఎస్)లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కట్టంగూర్ : ఆరు గ్యారంటీలుకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు కట్టంగూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎంపీడీఓ పి.సునిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న నల్లగుంటబోలు, మల్లారం, బొస్కర్లబాయి, 29న రామచంద్రాపురం, పందెనపల్లి, పిట్టంపల్లి, 30న ఈదులూరు, అయిటిపాముల, కట్టంగూర్, జనవరి 2న మునుకుంట్ల, పరడ, బొల్లేపల్లి, 3న ముత్యాలమ్మగూడెం, దుగినవెల్లి, చెర్వుఅన్నారం, 4న నారెగూడెం, కల్మెర, కురుమర్తి, 5నపామనగుండ్ల, గార్లబాయి గూడెం, ఎరసానిగూడెం, 6న ఇస్మాయిల్‌పల్లిలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.



నార్కట్‌పల్లి : మాట్లాడుతున్న ఎంపీడీఓ

నార్కట్‌పల్లి : ఈ నెల 28 నుంచి నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎంపీడీఓ జి.యాదగిరి తెలిపారు. ఈ నెల 28వ తేదీన బాజకుంట, చెర్వుగట్టు, కొండపాకగూడెం, గోపలాయపల్లి, 29న అక్కెనపల్లి, నెమ్మాని, శేరుబావిగూడెం, ఎల్లారెడ్డిగూడెం, 30న ఏపీ లింగోటం, ఔరవాణి, పల్లెపహడ్, శాపల్లి, జనవరి 2న బెండల్‌పహడ్, చౌడంపల్లి, నార్కట్‌పల్లి, మాధవ ఎడవల్లి, 3న బీ.వెల్లంల, దాసరిగూడెం, జువ్విగూడెం, నక్కలపల్లి, 4న చిన్ననారాయణపురం, పోతనేనిపల్లి, ఎనుగులదోరి, 5న అమ్మనబోలు, చిన్నతుమ్మలగూడెం, తిరుమలగిరి, 6న చిప్పలపల్లి, మాండ్ర, తొండల్‌వాయి గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. ఎంపీఓ కూకుట్ల నర్సింహ, డిటీ ఆజామ్, ఏపీఓ యాదగిరి, ఎంపీఓ సత్యనారయణ, ఆర్ఐ తరుణ్ తదితరులు ఉన్నారు.

కేతేపల్లి: ప్రజా పాలనలో భాగంగా సంక్షేమ పథకాల అమలుకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు కేతేపల్లి మండలంలో ఈ నెల 28 నుంచి 2024 జనవరి 6వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహసీల్దారు ఎస్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ హరికృష్ణ బుధవారం తెలిపారు. 28న ఉప్పలపహాడ్, కొత్తపేట, 29న కొప్పోలు, కాసనగోడ్, 30న భీమారం, బొప్పారం, జనవరి 2న చెర్కుపల్లి, గుడివాడ, 3న ఇనుపాముల, కొర్లపహాడ్, 4న కేతేపల్లి, తుంగతుర్తి, 5న కొండకిందిగూడెం, ఇప్పలగూడెం, 6న చీకటిగూడెం, బండపాలెం గ్రామాల్లో సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

చండూరు : ఆరు గ్యారంటీలు అమలు చేసే దిశగా గ్రామాల్లో ప్రభుత్వం గురువారం నుంచి ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించనుంది. మొదటి రోజు గురువారం చండూరు మండలంలోని పడమటితాళ్ల, జోగిగూడెం, తాస్కానిగూడెం, 29న చొప్పరివారిగూడెం, తిమ్మారెడ్డిగూడెం, గొల్ల గూడెం, 30న ఉడతల పల్లి, బోడంగిపర్తి, నెర్మట, జనవరి 2న కస్తాల, ఇడికూడ, దోనిపాముల, 3న చామలపల్లి, పుల్లెంల, కొండాపురం, 4 బంగారిగడ్డ, శిర్దేపల్లి, ఉడతలపల్లి, 5న గుండ్రపల్లిలో దరఖాస్తులు స్వీకరించనున్నారు. గట్టుప్పల్ మండలంలో మొదటిరోజు 28న కమ్మగూడెం, 29న శేరిగూడెం, మద్దివారిగూడెం, 30న గట్టుప్పల్, జనవరి 2 న తే రట్‌పల్లి, 3న అంతంపేట, 4న వెల్మకన్నె, 5న నా మాపురం గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించనున్నారు.

కాంగ్రెస్ పాలనలోనే ప్రజా సంక్షేమం

శాలిగౌరారం: కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారం మండలంలోని చిత్తలూరు గ్రామంలో బుధవారం రాత్రి ఆయన పర్యటించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మొదటిసారిగా మండలానికి రావడంతో చిత్తలూరు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మందుల సామేల్‌కు ఘనస్వాగతం పలికారు. గ్రామ శివారు నుంచి ఎమ్మెల్యేను ఎడ్లబండిపై భారీ ర్యాలీగా తీసుకువచ్చారు. ప్రధాన కూడలిలో ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఇసుక అక్రమ రవాణపై ఉక్కుపాదం మోపాలని అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక సీఎస్ఐ చర్చిని సందర్శించి చర్చి అభివృద్ధికి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. జెడ్పీటీసీ ఎర్ర రణీలయాదగిరి, చిత్తలూరు, ఇటుకులపహాడ్ సర్పంచ్‌లు మామిడికాయల జయమ్మ, అల్లి సైదులు, మాధారంకలాన్ ఎంపీటీసీ నోముల జనార్దన్, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఎర్ర చైతన్య పాల్గొన్నారు.



ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్